



# కరపత్రం

SINCE 2014

శుక్రవారం మే 02 2025 | సంపుటి :0 | సంచిక :200 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :5


# కులగణనలో తెలంగాణ రోల్ మోడల్

- మా అనుభవాన్ని ఉపయోగించుకోండి
- మేం అనేక రకాలుగా కసరత్తు చేసి అనుభవం పొందాం
- రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదు
- రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి
- పలు రకాల కమిటీలు వేసి స్పష్టంగా ముందుకు వెళ్లాలి
- ఏడాది కాలపరిమితిలో గణనను పూర్తి చేయాలి
- మీడియా సమావేశంలో కేంద్రానికి సిఎం రేంవత్ సూచనలు



కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం, తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది. గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత అవసరం అని చెప్పారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడింది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరించామని, 95 వేల మంది ఎన్యూమరేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ, తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్-రే లాంటిదిగా భావించారు, దీనికి సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము.

పేజి 2లో



కర్రెగుట్టలపై జాతీయ జెండాతో జవాను

## కర్రెగుట్టపై జాతీయ జెండా ఎగురవేసిన భద్రతా బలగాలు

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపుర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని 'కర్రెగుట్ట'ల్లో చేపట్టిన భారీ ఆపరేషన్ బుధవారం తొమ్మిదో రోజూ కొనసాగింది.

2 లో

## ఏపీ, తెలంగాణల్లో అసెంబ్లీ సీట్ల పెంపుపై తీర్పు రిజర్వు చేసిన సుప్రీంకోర్టు



2 లో

# రైతులను వెంటాడుతున్న వానగండం

### పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలు
### భూపాలపల్లి, ఖమ్మం జిల్లాల్లో మామిడి, బొప్పాయికి నష్టం

చెడగొట్టు వాన రైతులను వెంటాడుతోంది. ఇటీవల పలు జిల్లాలో కురుస్తున్న వడళ్ల వానకు రైతులు ఆగమాగం అవుతున్నారు. రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మామడి పంటలు వానలకు దెబ్బతిన్నాయి. భూపాల్‌పల్లి జిల్లాలో పలు మండలాల్లో అకాల వర్షం మామిడి పంటను దెబ్బతీసింది. ఈదురుగాలుతో రాళ్లు పడడంతో చేతికొచ్చిన వడ్లు పొలంలోనే రాలిపోయాయి. చాలాచోట్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. వరితో పాటు మక్కజొన్న, మామిడి, కూరగాయల పంటలు కూడా దెబ్బతిన్నాయి. మామిడి తోటల్లోని మామిడి కాయలు నేలరాలాయి. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు. అయితే తమకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు. పేజి 2లో



# తెలంగాణలో కులగణన తూతూమంత్రమే: కిషన్‌రెడ్డి


- బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.
- స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు.




2 లో

# కార్మికుల రెక్కల కష్టం జాతి సంపద

## కెటిఆర్ మేడే శుభాకాంక్షలు



కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తున్నదని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కార్మికుల త్యాగాలకు నివాళిగా, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని చెప్పారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులకు,

2 లో

## ఎర్రవెల్లి మాజీ ఎంపీటీసీ కుమారుడి పెళ్లికి హాజరైన కేసీఆర్ దంపతులు



2 లో

సిద్దిపేట : బీఆర్ఎస్ నేత కుమారుడి వివాహానికి పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు హాజరయ్యారు. ఎర్రవెల్లి మాజీ ఎంపీటీసీ పెద్దోళ్ల భాగ్యమ్మ, వెంకటయ్య యాదవ్‌ల కుమారుడు విష్ణువర్ధన్ వివాహానికి కేసీఆర్, శోభమ్మ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను కేసీఆర్ దంపతులు ఆశీర్వదించారు. వివాహ వేడుకకు హాజరైన కేసీఆర్‌కు వెంకటయ్య యాదవ్ కుటుంబం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్ దంపతులు వచ్చి తమ కుమారుడిని, కోడలిని ఆశీర్వదించడం ఆనందంగా ఉందన్నారు.

# ప్రపంచాన్ని నడిపిస్తున్న కష్టజీవులు..

## కర్మ వీరులకు మే డే శుభాకాంక్షలు: హరీశ్ రావు

హైదరాబాద్: ప్రపంచాన్ని నడిపిస్తున్న కష్టజీవులకు, కర్మ వీరులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మే డే శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి వెన్నెముక శ్రామిక శక్తి అన్నారు. వారి అవిశ్రాంత, అంకిత భావానికి గుర్తింపుగా నిలిచిన రోజే కార్మిక దినోత్సవం అంటూ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు చెప్పారు.

2 లో





# ఆస్తి పన్ను రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

– మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణ..

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

కమిషనర్, పురపాలక సంచాలకులు హైదరాబాద్ ఆదేశాల ప్రకారం 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను చెల్లింపునకు మొత్తం నుండి 5శాతం రాయితీతో 01.05.2025 నుండి 07.05.2025 వరకు పొడిగించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణ తెలిపారు.కావున ఆస్తి పన్ను చెల్లించు వారందరూ 07.05.2025 లోపు ఆస్తిపన్ను చెల్లించి 5శాతం రాయితీ పొంది ఇట్టి సదవకాశాన్ని ఆస్తి పన్ను చెల్లింపు దారులు వినియోగించుకుని పట్టణాభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో కోరారు.

# ఎల్ఆర్ఎస్ ఇంటి స్థలముల క్రమబద్ధీకరణ గడువు పెంపు...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్–2020 ను (ఇంటి స్థలముల క్రమబద్ధీకరణ) గడువు పెంచడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం G.O.Ms.No. 28తేదీ 20.02.2025 MA&UD ప్రకారం 03.05.2025 వరకు పొడగించడం జరిగిందన్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పట్టణ ప్రజలకు సూచించారు.

# అనాధ శవాలకి అంత్యక్రియలు



– పోలీసులు,ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన గుర్తు తెలియని ఇద్దరు అనాధ శవాలకి గురువారం రోజున ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్,సిబ్బంది అనుమతితో సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.నాగారంలోని క్రిస్టియన్



స్మశాన వాటికనందు ఓ అనాధ శవానికి క్రిస్టియన్ సంప్రదాయ పద్ధతిలో అక్కడి దైవ జనులు ప్రార్థనలు చేసి అనంతరం అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.మరోక అనాధ శవానికి సంబంధించి దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ స్మశాన వాటికలో హిందు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించడం జరిపామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ వన్ టౌన్ సి.ఐ రఘుపతి,ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సేవలు అభినందనీయం




సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

జర్నలిస్టులు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ అన్నారు.ప్రతి యేటా వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం ఆదర్శనీయమన్నారు.గురువారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏసీపీ నారాయణ ప్రారంభించారు.జిల్లాలో ఎండలు మండుతున్నాయని వివిధ పనుల కోసం నగరానికి వచ్చే ప్రజలు మంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.వేసవి దప్పిక తీర్చేందుకు జర్నలిస్టుల తరహాలో స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మైనర్ డ్రైవింగ్ పై నిరంతరం స్పెషల్ డ్రైవ్ ఉంటాయని తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.మైనర్ లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఏపీ, తెలంగాణల్లో అసెంబ్లీ సీట్ల పెంపుపై తీర్పు రిజర్వు చేసిన సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో చెప్పినట్లుగా తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ దాఖలైన కేసులో సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ప్రొఫెసర్ కె.పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిపిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్‌లతో కూడిన ధర్మాసనం తదుపరి ఉత్తర్వులు జారీ చేస్తామంది. “ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఆ పని చేయకుండా కొత్తగా కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పడిన జమ్మూకశ్మీర్‌లో మాత్రమే అసెంబ్లీ సీట్లను పునర్విభజించింది. ఇది పూర్తి అహేతుకం, రాజ్యాంగ విరుద్ధం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం అమల్లోకి వచ్చిన ఐదేళ్ల తర్వాతే జమ్మూకశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. అందుకోసం ప్రత్యేకంగా ఒక డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేశారు” అని పిటిషనర్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజన్ వాదిస్తూ... “ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలంటే 2026 తర్వాత ప్రచురించే జనాభా లెక్కల వరకు వేచి చూడాలి. జమ్మూకశ్మీర్ పునర్విభజన వేరు... అది కేంద్రపాలిత ప్రాంతం కిందికి వస్తుంది” అని పేర్కొన్నారు. దీనిపై పిటిషనర్ న్యాయవాది విభేదించారు. డీలిమిటేషన్‌కు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలన్న తేడా ఉండదన్నారు. “డీలిమిటేషన్‌పై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య చాలా వివాదం నడుస్తోంది. ఈ ప్రక్రియపై పూర్తి అయోమయం నెలకొంది. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం జమ్మూకశ్మీర్ కోసం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసినా అందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను చేర్చలేదు. 2026 తర్వాతైనా నియోజకవర్గాల పునర్విభన చేపడతారా? అన్నదానికి స్పష్టమైన సమాధానం లేదు” అని తెలిపారు. తర్వాత అదనపు సొలిసిటర్ జనరల్ నటరాజన్ వాదనలు వినిపిస్తూ.. 2026 తర్వాత నిర్వహించే తొలి జనాభా లెక్కల వివరాలను ప్రచురించేంత వరకూ దేశంలో నియోజకవర్గాల పునర్విభజన చేయాల్సిన అవసరం లేదని ఆర్టికల్ 82లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చినట్లు చెప్పారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ సూర్యకాంత్ తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

# తెలంగాణలో కులగణన తూతూమంత్రమే: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. దిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు.

“2011 జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగపడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది.

అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు” అని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

# రైతులను వెంటాడుతున్న వానగండం

మొదటిపేజీ తరువాయి



ఖమ్మం జిల్లాలో పలుచోట్ల అకాల వర్ష్యాలతో బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయి. వర్ష్యాలకు పంట నేలకూలింది. దాదాపు పది లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. కారేపల్లి మండలంలో ఇలా పంటలు దెబ్బతిన్నాయి.

అలాగే పలు జిల్లాల్లో అక్కడక్కడా మరోమారు అకాల వర్షాలు అన్నదాతను అతలాకుతలం చేశాయి. ఇప్పటికే కురిసిన భారీ వడగళ్ల వాన రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. మళ్లీ బుధవారం సాయంత్రం పలు జిల్లాలోని చాలా ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు చాలా వడగళ్లు పడ్డాయి. పంటలు దెబ్బతినగా, కోసి ఆరబోసిన వడ్లు మరోసారి తడిశాయి. జిల్లాలోని ఆయా గ్రామాల్లో కోసి కొనుగోలు సెంటర్లు, రోడ్లపై ఆరబోసిన వడ్లు వరదల్లో కొట్టుకుపోయాయి.

# కార్మికుల రెక్కల కష్టం జాతి సంపద

మొదటిపేజీ తరువాయి

శ్రామిక లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మేడే స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచిందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక మేడే శుభాకాంక్షలు. మీ రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుంది, మీ త్యాగం వెలకట్టలేనిది. చారిత్రాత్మక మేడే స్ఫూర్తితో, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది. సింగరేణి శ్రామికులకు బోనస్‌లు, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలతో గౌరవించాం. టీ–స్ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించాం. ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఆర్థిక సహాయం, సంక్షేమ బోర్డులతో అండగా నిలిచాం. తెలంగాణను పారిశ్రామిక ఆదర్శంగా నిలబెట్టి, లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, భద్రత కల్పించి సాధికారతను పెంచాం. కార్మికుల త్యాగాలకు నివాళిగా, మీ హక్కుల కోసం నిరంతరం పోరాడతాం. ఈ మేడే స్ఫూర్తితో కార్మిక ఐక్యత, సమానత్వం కోసం కలిసి నడుద్దాం!’ అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# కులగణనలో తెలంగాణ రోల్ మాడల్

మొదటిపేజీ తరువాయి

కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. జనగణనతో పాటు– కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు. కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ–

ఏర్పాటు– చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ– వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి చేయించాలన్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు– చెప్పారు. మంత్రుల కమిటీ– ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు– తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరపున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయని, కులగణన చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయని అన్నారు. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

# కర్రెగుట్టపై జాతీయ జెండా ఎగురవేసిన భద్రతా బలగాలు

మొదటిపేజీ తరువాయి



–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపుర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ‘కర్రెగుట్ట’ల్లో చేపట్టిన భారీ ఆపరేషన్ బుధవారం తొమ్మిదో రోజూ కొనసాగింది. కొత్తపల్లి మొదలుకొని పూజారికాంకేరు, గల్గం, నంబి, నడిపల్లి, రుద్రారం వరకు దాదాపు 100 కి.మీ పొడవున.. 5 వేల అడుగుల ఎత్తులోని శత్రుదుర్భేద్యమైన కర్రెగుట్టలు కేంద్రంగా మావోయిస్టుల కోసం చేపట్టిన ఆపరేషన్‌లో ఇప్పటివరకు రెండు కొండలను భద్రతా బలగాలు తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. కర్రెగుట్టల్లో మావోయిస్టులు స్థావరాలుగా చేసుకొని మకాం వేసిన ‘దోబే’ కొండలపై వైమానిక దళ హెలికాప్టర్ల సాయంతో బలగాలను దించారు. అంతకుముందు ‘నీలం సరాయ్’ కొండను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇక్కడ భారీ గుహలను గుర్తించిన విషయం తెలిసిందే. కర్రెగుట్టల్లో మరో ప్రధానమైన మూడో కొండ వైపు బలగాలు చేరుకునేందుకు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాయి. కర్రెగుట్టలపై జాతీయ జెండాను జవాన్లు రెపరెపలాడించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. కొండల్లో మావోయిస్టులు ఏర్పాటు చేసిన 150కు పైగా ఐఈడీలను భద్రతా బలగాలు ఇప్పటివరకు నిర్వీర్యం చేశాయి.

### జల్లెడ పడుతున్నా జాడేదీ?

తెలంగాణ రాష్ట్రంలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపుర్ జిల్లాలకు మధ్యలో ఉన్న అడవులను భద్రతా బలగాలు జల్లెడ పడుతూనే ఉన్నాయి. మావోయిస్టు పార్టీ పీఎల్‌జీఏ–1 బెటాలియన్ కీలక నేత హిడ్మా, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇన్‌ఛార్జి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ బృందం ఇక్కడ పాగా వేశారనే సమాచారంతో నలువైపుల నుంచి దాదాపు 24 వేల మంది బలగాలతో కూంబింగ్ చేపడుతున్నా.. మావోయిస్టుల జాడ కనిపించలేదు. బలగాల అన్వేషణను ముందస్తుగానే పసిగట్టిన మావోయిస్టు బృందాలు రహస్య స్థావరాలకు చేరుకున్నాయా? కేంద్రం దృష్టిని మరల్చి కర్రెగుట్టలను వీడి మరో ప్రాంతానికి మకాం మార్చాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### శాంతిచర్చలు ఉండవన్న ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి

కర్రెగుట్ట ఆపరేషన్‌ను ప్రస్తావిస్తూ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి ‘అభయ్’ శాంతి చర్చలు జరపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇటీవల విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో శాంతి చర్చలు ఉండబోవంటూ ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయశర్మ ప్రకటన చేశారు. మావోయిస్టులు లొంగిపోవాలని మరోమారు ఆయన విజ్ఞప్తి చేశారు. బస్తర్‌లో హింసాత్మక ఘటనలు జరిగినప్పుడు శాంతి కమిటీలు ఎక్కడున్నాయని, నాయకులు, గ్రామస్థులు చనిపోయినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

# ప్రపంచాన్ని నడిపిస్తున్న కష్టజీవులు..

## కర్మ వీరులకు మే డే శుభాకాంక్షలు: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి

‘కమ్మరి కొలిమీ, కుమ్మరి చక్రం,
జాలరి పగ్గం, సాలెల మగ్గం,
శరీర కష్టం స్ఫురింపజేసే
గొడ్డలి, రంపం, కొడవలి, నాగలి
సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలు.. దేశానికి వెన్నెముక శ్రామిక శక్తి.వారి అవిశ్రాంత, అంకిత భావానికి
గుర్తింపుగా నిలిచిన రోజే కార్మిక దినోత్సవంప్రపంచాన్ని నడిపిస్తున్న కష్టజీవులకు, కర్మ వీరులకు మే డే శుభాకాంక్షలు.’ అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.




## మే డేను ఘనంగా జరుపుకున్న ఆర్టీసీ ఉద్యోగులు



బాన్సువాడ మే 1 కరపత్రం ప్రతినిధి

బాన్సువాడ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో గురువారం మేడేను పురస్కరించుకొని ఆర్టీసీ ఉద్యోగులు కార్మిక జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మే డేను కార్మిక దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, అన్ని రంగాల్లో కార్మికుల కృషితోనే దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో ఎస్ డబ్ల్యూ కార్యదర్శి మల్లయ్య, ఒరిజినల్ సభ్యులు కుమార్ దేవంగా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గోలి లక్ష్మణ్, ఏఆర్ గౌడ్, బిహెచ్ గౌడ్, గోపాల్ సాయిలు, ఖదీర్, దుర్గయ్య, ఉద్యోగస్తులు తదితరు పాల్గొన్నారు.

## సిపిఐ,ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



– కార్మికుల హక్కుల కోసం సంఘటితం కావాలి.... దుబాస్ రాములు

బాన్సువాడ మే1 కరపత్రం ప్రతినిధి

బాన్సువాడ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయ ఆవరణలో గురువారం మే డే సందర్భంగా సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు కార్మిక జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, వెట్టిచాకి నిర్మించి కార్మికులను యంత్రాల కాకుండా మనుషులుగా చూడాలని 1886 సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో సమ్మె చేస్తున్న కార్మికులపై యాజమాన్యాలు తుపాకులతో కాల్పులు జరపడం వల్ల ఎంతో మంది అమరులయ్యారన్నారు. వారి రక్తంతో తడిసిన గుడ్డలతోనే కార్మికులు ఎర్రజెండా ఎగురవేశారన్నారు. ఆనాటి నుండి మేడే ను కార్మిక దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాపాడే విధంగా కృషి చేయాలని, కార్మికులు ఐక్యంగా ఉండి ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి శంకర్, శ్రీనివాస్, కుమార్ దేవంగా, సాయిలు, మొగులయ్య, నాగమణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం దేశం కోసం పోరాడాలి...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

139వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బోధన్ పట్టణంలో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చేశారు. ఇందులో భాగంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ, బోధన్ మున్సిపాలిటీల ఎదుట, అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం గంజ్ రోడ్ చౌరస్తాలో సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించి పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం)బోధన్ ఏరియా కార్యదర్శి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జంబిశెట్టి శంకర్ గౌడ్ మాట్లాడుతూ కార్మిక వర్గానికి ప్రజలకు ప్రతి ఒక్కరికి 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలవుతున్నా ఇప్పటికి కార్మిక వర్గానికి కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత అమలు కావడం లేదని అన్నారు. పైగా ప్రభుత్వ రంగంలోనే కార్మికులు అతి తక్కువ వేతనాలకు పని చేస్తూ వెట్టిచాకిరికి గురి అవుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న ఈ దేశ ప్రజలకు కార్మిక వర్గానికి ఒరిగింది ఏమీ లేదని వాపోయారు. దేశభక్తి అని చెప్పుకొని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజల చేత వెట్టిచాకిరి చేయిస్తున్నారని మండిపడ్డారు. అంతేగాక





పెట్టుబడిదారుల అభివృద్ధి కోసం కార్మిక వర్గంపై పని భారాన్ని, పనిగంటలను పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను పెట్టుబడుదారులకు అప్పజెప్పి దేశ సంపదను కొల్లగొట్టడమేనా దేశభక్తి అని ప్రశ్నించారు. ఈ దేశంలోనే యువకులకు ఉద్యోగాలు లేవని, కార్మిక వర్గానికి భద్రత లేదని, రైతులకు గిట్టుబాటు ధర లేదని, మహిళలకు రక్షణ లేదని అన్నారు. అంతేగాకుండా బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల మధ్య మతాల పేరుతో చిచ్చు పెడుతూ భారతదేశంలో రావణ కష్టాన్ని సృష్టిస్తుందని అన్నారు. దేశంలోని కార్మికులు సంపదను సృష్టిస్తుంటే అది పెట్టుబడిదారుల గొప్పతనం అని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిజెపి హయాంలో ఈ దేశంలోని పెట్టుబడిదారుల ఆస్తులు వేల రెట్లు పెరిగాయని అన్నారు. కార్మిక వర్గ శ్రమదోపిడికి, దేశ ప్రజల మధ్య అనైక్యతను సృష్టించే ప్రభుత్వాలను కూలదోయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వాల వల్ల ప్రజలకు దేశానికి భావితరాలకు ఉపయోగ లేదని దేశం వీటివల్ల వినాశనం అవుతుందని అన్నారు. కాబట్టి ఈ దేశ ప్రజలు కార్మిక వర్గం రైతాంగం మేలుకొని మే డే స్ఫూర్తితో తమ హక్కుల కోసం భావితరాల భవిష్యత్తు కోసం నవభారత నిర్మాణం కోసం పోరాడాలని కార్మిక వర్గ రాజ్యాన్ని ఈ దేశంలో నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కుమారస్వామి, బోధన్ ఏరియా కమిటీ సభ్యులు గంగాధర్, గంగాధర్, దాసి, గోపి, ప్రభాస్, దేవదాసు, సంజయ్, పార్వతి, మాధవి లక్ష్మణ్, సాయిలు, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వ కృషి

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వ కృషి చేస్తుందని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి నరాల రత్నాకర్ అన్నారు.నిజామాబాద్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టీయూసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా నరాల రత్నాకర్ మాట్లాడుతూ,కార్మికుల శ్రమ మీదనే సంపద సృష్టించబడుతుందని,శ్రామికులకు గుర్తింపుగా మేడే నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.భవన నిర్మాణ కార్మికులకు, గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం చట్టాన్ని రూపకల్పన చేస్తుందన్నారు.సీనియర్ నాయకులు జావేద్ అక్రమ్ మాట్లాడుతూ కార్మికులందరూ



సంఘటితంగా ఉండి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,ఐఎన్ టీయూసీ నాయకులు మల్యాల గోవర్ధన్,ధ్యారంగుల కృష్ణ,మున్సిపల్ యూనియన్ నాయకులు మారుతి,ఆటో యూనియన్ నాయకులు రెహమత్,కొరియర్ డెలివరీ బాయ్స్ నాయకుడు జమీర్,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఇబ్రహీం,తదితరులు పాల్గొన్నారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదాం

**– సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్**

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 01**

జమ్మికుంట సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో 139 వా మే డే సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించుకోవడం జరిగింది . ఈ సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ...పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో 1886 లో చికాగో నగరంలో కార్మికులందరూ 8 గంటల పని దినాలు కావాలని ఉద్యమం చేస్తుంటే హే మార్కెట్లో కార్మికుల పై అమెరికా ప్రభుత్వం కాల్పులు జరపడం మూలాన కొంతమంది కార్మికులు చనిపోవడం జరిగింది అదే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ కూడా ఎనిమిది గంటల పని దినాలు కావాలని 1886 నుండి 1890 మే 1 న అమలు కావడం జరిగింది అందుకే మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాడాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు



చేసేంతవరకు కార్మికులందరూ కలిసి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు గతంలో రైతు నల్ల చట్టాలను తీసుకువచ్చి బిజెపి ప్రభుత్వం రైతులను దగా చేస్తుంటే రైతులందరూ కలిసి సంవత్సరం పాటు ఢిల్లీ నడిబొడ్డున పోరాడి 750 పైచిలుకు రైతులు మరణించిన తర్వాత ఆ నల్ల చట్టాలను రద్దు చేయడం జరిగింది . బ్రిటిష్ వాళ్లు అప్పుడు పన్నుల రూపంలో కార్మికులను రైతులను ప్రజలను దోచుకుంటూ నేడు బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మికుల పొట్ట కొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు స్వాతంత్రం సిద్ధించి 8 దశాబ్దాల కాలం కావస్తున్న కార్మికులకు కనీస వేతనం అట్లాగే రైతులకు గిట్టుబాటు ధర చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు జూన్ 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని ప్రజలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్ కుమార్, కన్నం సదానందం, సల్ల కుమారు, నాయకులు గిరవెని రాజు, మదనయ్య, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం




**హన్మకొండ: మే 01 కరపత్రం ప్రతినిధి**

తెలంగాణా పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఎల్లాపూర్ బ్రాంచ్ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ ఫలితాలలో 579 మార్కులతో ఇద్దరు విద్యార్థులు రాజ్ పురోహిత్ జాహ్నవి, బండి అనన్య, 577 మార్కులతో బైకాని రక్షిత్, 575 మార్కులతో ఈగ అభిగ్న లు మెరిశారు. కోల వర్షిత్ కుమార్ 563, ఒజ్జల రిషిక 560, బండి లక్ష్మీ ప్రణతి 550 మార్కులు సాధించారు. 500 మార్కులకు పైగా 19 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి మాట్లాడుతూ... తమ పాఠశాల చక్కటి బోధనా కరిక్యులమ్, షెడ్యూల్ ఖచ్చితంగా అనుసరించటం వలన ఇంతటి ఫలితాలు సాధించటం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణా శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం పద్మాకర్, కో ఆర్డినేటర్ తిరుమల రెడ్డి, డీన్ రజనీకాంత్, సీ ఇంచార్జ్ మధు, అధ్యాపక బృందం అభినందించారు. ఈ ఫలితాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తమ హర్షం వ్యక్తం చేశారు.

# ఇల్లందకుంట మండలంలో ఘనంగా సిఐటియు CITU ఆధ్వర్యంలో 139వ మేడే ఉత్సవాలు.

**– కార్మికుల హక్కుల కోసం పోరాటాలే స్ఫూర్తిగా తీసుకోవాలి.**

**– సిఐటియు సీఐటీయూ జిల్లా కార్మిక నాయకులు చెల్పూరి రాము.**

**కరపత్రం ప్రతినిధి ఇల్లంతకుంట మే 01**

ఇల్లందకుంట లో ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే ఉత్సవాలను సిఐటియు కార్మిక విభాగం ఇల్లందకుంట మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ సంఘాలైన హమాలి కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల, ఆధ్వర్యంలో మల్యాల, శ్రీరాములపల్లి, వంతడుపుల, ఇల్లందకుంట గ్రామాల్లో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు చెల్పూరీ రాము మాట్లాడుతూ. ప్రపంచ కార్మికులను ఏకం చేసే దిశగా 19వ శతాబ్దంలో 1886 సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం ఉండాలని జరిగిన సమ్మెలో అనేకమంది కార్మికులు పాల్గొనడం జరిగింది ఈ సమ్మెలో పాల్గొన్న కార్మికులపై అమెరికా ప్రభుత్వం కాల్పులు జరిపి అనేకమంది కార్మికులను తూటాలతో చంపడం జరిగింది వారి స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా



కార్మికుల సమస్యలపై మే 1న మేడే ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు. భారతదేశంలో కూడా లక్షలాది మంది కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ బడా కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ కార్మికుల పొట్ట కొట్టడం జరుగుతుంది అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నామన్నారు. దేశంలో కార్మికుల కోసం భారత రాజ్యాంగం 44 కార్మిక చట్టాలను కేటాయిస్తే ఈమధ్య కాలంలో 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం 44 కార్మికుల చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లు గా చేయడం జరిగింది. దీంతో పాటు దేశంలో కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కార్పొరేట్ సంస్థలైన ఆదాని,అంబానీలకు వత్తాసు పలుకుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్



చేస్తున్నాం అన్నారు. ప్రపంచ కార్మికుల స్ఫూర్తితో కార్మికుల కార్మికుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా మే 20 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసి హక్కుల కోసం పోరాటం చేయాలి అని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలలో. రైతు సంఘం మండల సహాయ కారదర్శి తిప్పరపోయిన శ్రీకాంత్, సంతోష్, వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు రమేష్, గురుకుంట్ల కట్ట స్వామి, రాజేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జమ్మకం వెంకన్న, రావుల ఎల్లయ్య, సారయ్య, శ్రీనివాస్, రవి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కొత్తూరు మల్లయ్య, రాజు, సంపత్, కార్మికులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రభంజనం.







**జమ్మికుంట మే 01 కరపత్రం ప్రతినిధి**

జమ్మికుంట పట్టణం, మే1: బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థులు 100% రిజల్ట్ తో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది. సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు 560/600 మార్కులతో గంగారపు జెస్సికా ప్రథమ స్థానం సాధించడం జరిగిందని,552/600 నాగల వైష్ణవి ద్వితీయ,540/600 దొడ్డే దేవిక తృతీయ స్థానాలతో వారి ప్రతిభ కనబరచడం జరిగింది, ఇలా535/600 జంగిలి నవ్య శ్రీ, 534/600 అప్పల విష్ణువర్ధన్, 530/600 రాపెల్లి హిమాని, 529/600 మార్క అనన్య, 525/600 మూదం ఇందు, 516/600 డొంకటి వైష్ణవి, 509/600 బండి స్నేహ, 507/600 దొడ్డే క్షేత్ర, 506/600 ఉప్పు సౌమ్య, 501/600 బొనగాని రామ్ చరణ్, 500/600 మైసా స్నిగ్ధ ఇలా ఎన్నో ర్యాంకులతో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, 100% ఉత్తీర్ణతతో ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వై సునీల్ కుమార్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణతో ముందు ఉండడం చాలా ఆనందంగా ఉందని స్కూల్ ఉపాధ్యాయ బృందం సమిష్టితో ఒక క్రమబద్ధమైనటువంటి ప్రణాళికతో ఉదయము, సాయంత్రము స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు పాఠంశాలు బోధించడం జరిగిందని అలాగే విద్యార్థులందరూ కూడా చాలా చక్కగా విద్యను అభ్యసించి ఈ విజయాన్ని సాధించడం జరిగిందని వారన్నారు, స్కూల్ నుండి ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానం పొందినటువంటి విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించడం జరిగింది, సెయింట్ జోసెఫ్ స్కూల్ 100% ఉత్తీర్ణత సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు, ప్రథమ స్థానం 560 మార్కులు సాధించిన జి జెస్సిక, ద్వితీయ స్థానం 552 మార్కులు సాధించిన ఎన్ వైష్ణవి, తృతీయ స్థానం 540 మార్కులు డి దేవిక సాధించిన వీరందరినీ కరస్పాండెంట్ వై సునీల్ కుమార్, ప్రిన్సిపల్ వేణుగోపాల శర్మ, ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ వై సునీల్ కుమార్ ,ప్రిన్సిపల్ జె వేణుగోపాల శర్మ ,స్కూల్ ఇన్చార్జి బుడిడ జాన్, ఉపాధ్యాయులు పీ సంపత్, మహమ్మద్ కరీం, జి గణపతి రెడ్డి, డి రాధిక ,శివకుమార్, డి శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్.దేశవ్యాప్తంగా కుల గణన పై కేంద్ర ప్రభుత్వం రాబోయే జనాభా లెక్కలతో పాటు కుల గణన నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయం. గురువారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీసీ సంఘం నాయకులు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ కుల గణనలో జన గణన చేపడతామని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. బ్రిటిష్ కాలంలో 1931 లో చివరిసారిగా కుల గణన జరిగిందని ఆ తర్వాత నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్ల పాలనలో ఏ ఒక్కనాడు కూడా కుల గణన చేయలేదు అన్నారు. బీసీ



సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గత 30 సంవత్సరాలుగా 160 సార్లు ఢిల్లీలో ధర్నాలు, సభలు, వందలసార్లు హైదరాబాదులో ఉద్యమాలు, సభలు పెట్టి కుల గణన చేపట్టాలని ఉద్యమాలు చేశారు. ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితమే ఈరోజు దేశవ్యాప్తంగా కుల గణనలో జన గణన కు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం యావత్ ఓబీసీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కుల గణన చేపట్టడం వల్ల దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలకు విద్యా, ఉద్యోగ,ఆర్థిక,సామాజిక రంగాలలో న్యాయం జరుగుతుందని వారి వాటా వారికి తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 94 సంవత్సరాల తర్వాత బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ కుల గణన చేపడతామని ప్రకటించడం పట్ల బీసీ సంఘాలు, కుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి మహిళా సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు గున్నాల గన్నాంబ, యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్, మండల అధ్యక్షులు బెల్లం నరేందర్, కార్యదర్శి మహేష్ ,బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళావతి బాయి ఆరోగ్య సమాచారం తెలుసుకున్న RPV ఫౌండర్ సాధిక్ అలి..

**– నేనున్నానంటూ... అభయ మిచ్చిన సయ్యద్ సాధిక్ అలి..**

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి**



ఖమ్మం రూరల్ మండలంకు చెందిన కళావతి భాయ్... కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు.. ఈ నేపథ్యంలో కళావతి భాయి కుటుంబ సభ్యులు...రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి దృష్టికి తీసుకెళ్లగా ఖమ్మంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందించారు.. అనంతరం.. మెరుగైన వైద్యం కోసం మమత వైద్యశాలలో చేరారు.ఆరోగ్య సమాచారాలను ఆమె కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకుని అడిగి తెలుసు కున్నారు.. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు ఆయన మనో ధైర్యాన్నికల్పించారు. పరామర్శించిన వారిలో RPV నేలకొండపల్లి అధ్యక్షులు సుభాని తదితరులు పాల్గొన్నారు..

# లక్ష్యాలను పెంచి ధాన్యం కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోండి

**– మంత్రి అచ్చెన్నాయుడును కోరిన ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట (ఏపీ) కరపత్రం ప్రతినిధి**

రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోళ్లలో ఇచ్చిన లక్ష్యాలను సడలించి లక్ష్యాలను పెంచి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యవసాయ శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద కలసి కోరారు.ఇటీవల రైతులు ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు సత్యానందరావు కృషి చేస్తున్నారు.కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు మండలంలో 8,998 ఎకరాల్లో,రావులపాలెం మండలం 4728 ఎకరాల్లో,కొత్తపేట మండలంలో 6812 ఎకరాల్లో,ఆత్రేయపురం 4494 ఎకరాల్లో ధాన్యం పంట విస్తీర్ణం ఉందని తెలిపారు.95 వేల 568 మెట్రిక్ టన్నుల దిగుబడి ఉందని వివరించారు.ఇందులో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం 30 వేల 625 మెట్రిక్ టన్నులు ఇచ్చారని మంత్రికి వివరించారు. ఈ లక్ష్యాలను పెంచి మరో 40 వేల 138 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సత్యానందరావు మంత్రి అచ్చెన్నాయుడును కోరారు.అలాగే సివిల్ సప్లై ఎండీ మనజీర్ జిలానీ సమూన్ ను కూడా కోరడం జరిగింది.

# గర్బిణిలకు ప్రభుత్వ దవాఖాన లో ప్రసవం సురక్షితం:



**- డాక్టర్ ఉదయ్ కిరణ్:**

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కిరణ్ ఆద్వర్యంలో గర్బిణిలకు రక్తపరీక్ష,బీపీ ,బరువులు, చూసి పరీక్షలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్బంగాడాక్టర్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతు.... గర్బిణిలు ప్రసవం సమయంలో వారు తీసుకునే జాగ్రతల కోసం వివరిస్తూ, గర్బిణిలు ప్రతి రోజు ఉదయం నడవటం, ప్రతి రోజు ఎవిదమైన ఆహారం తీసుకోవాలి,మందులను ప్రతి రోజు ఏవిదంగా వాడలో తెలుపుతూ, సరైన పద్దతులను పాటించినప్పుడే పుట్టబోయే బిడ్డ సురక్షిత0గా జన్మిస్తారని,ప్రతి గర్బిణి కూడా ప్రభుత్వ దవాఖాన లో ప్రథమ చికిచ్చ చేసుకోవాలని, ప్రభుత్వ దవాఖాన ముద్దు,ప్రైవేట్ దవాఖాన వద్దు అనే నినాదం తో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని డాక్టర్ ఉదయ్ కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ కిరణ్,సురేష్ బాబు,తిరుపతి,ఎ ఎన్ ఏం లు అన్నపూర్ణ,నాజీమా,సరోజ, ఆశవర్కర్లు జ్యోతి ,పుష్ప,గర్బిణిలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న రాకేష్ కు రూ.10 వేల ఆర్థిక సాయం



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

రామగుండం నియోజకవర్గం 18వ డివిజన్ పరిధిలోని అల్లూరు గ్రామంకు చెందిన పులి రాకేష్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారి పరిస్థితి తెలుసుకొని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ఆర్ఐ వ్యాల్ల హరీష్ రెడ్డి స్పందించారు. తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను రాకేష్ కు అందించాల్సిందిగా వీహెచ్ఆర్ టీం సభ్యులకు ఆదేశించారు. ఆయన ఆదేశానుసారం గురువారం 8ఇంక్లైన్ కాలనీ ఫౌండేషన్ ఇంచార్జ్, మొలుగూరి శ్యామ్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులందరూ పులి రాకేష్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా పులి రాకేష్ మాట్లాడుతూ ఎక్కడో అమెరికాలో ఉండి కూడా రామగుండం నియోజకవర్గంలో ఉన్న ఉద్యమకారుల బాగోగులు తెలుసుకుంటూ వారికి అవసరమైన సాయాన్ని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న హరీష్ రెడ్డికి, అలాగే స్థానికంగా ఉన్న రామగుండం టీం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, భవిష్యత్తులో నా ఆరోగ్యం కుదుటపడగానే తప్పకుండా పేద ప్రజలకు అండగా ఉండే ఫౌండేషన్ కు నా వంతు సహకారాన్ని అందిస్తానని రాకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు యశ్వంత్, కన్నం ఆకాష్, బత్తిని శివప్రసాద్, వంశి, బాదే అక్షిత్, గుడిసెల అన్వేష్, దుర్గం వాసు, పొన్నగంటి రాజు, గుడిసెల పరమేష్ లతోపాటు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడి తిరుమల్, కడమండ శ్రీహరి కొండ సురేష్ లతో పాటు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణలో మే డే దినోత్సవ వేడుకలు

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి



పని ప్రదేశాలలో గాడ్జెట్‌లను ఉపయోగించి అన్ని కార్మికులు సురక్షితంగా పనిచేయడం చాలా ముఖ్యం, పారిశ్రామిక వాతావరణంలో కార్మికులకు అందుబాటులో ఉన్న హక్కులు, హక్కులను తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం అని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం, తెలంగాణ) చందన్ కుమార్ సమంత అన్నారు. రామగుండం పవర్ స్టేషన్ లోపల ఉన్న మేడే పార్క్‌లో భారీ సంఖ్యలో కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మే డే, ఎన్టీపీసీ నిర్వహించిన కార్యక్రమంలో అన్ని కార్మికులు, ఉద్యోగులు, అన్ని వాటాదారులను ఆయన అభినందించారు. వేడుకల ప్రారంభంలో జరిగిన మే డే వేడుకలకు గుర్తుగా హెచ్ఓపీ ఎన్టీపీసీ జెండాను ఎగురవేసింది. రామగుండం, తెలంగాణ పవర్ ప్లాంట్ల సజావుగా నిర్వహణకు నిరంతర మద్దతు ఇచ్చినందుకు అన్ని కాంట్రాక్టర్లు, కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సామరస్యపూర్వక పని వాతావరణాన్ని సృష్టించడంలో యూనియన్లు, సంఘాలు అందించిన మద్దతును కూడా ఆయన ప్రశంసించారు. సెంట్రల్ ఎన్ఈసీ సభ్యుడు బాబర్ సలీం పాషా కూడా కార్మికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అలోక్ కుమార్ త్రిపాఠి జీఎం ఓ అండ్ ఎం, రామగుండం, సింఘా రాయ్, జీఎం, రామగుండం, బిజోయ్ కుమార్ సిక్దర్, హెచ్ఆర్ హెడ్, ఇతర విభాగాల అధిపతులు, రామగుండం, తెలంగాణకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మికులకు నష్టం చేసే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**జమ్మికుంట మే 01 కరపత్రం ప్రతినిధి**




139వ మే డే ఉత్సవాలు హుజురాబాద్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హుజరాబాద్ పట్టణంలోని మున్సిపాలిటీ ఆవరణలో, యూనియన్ అధ్యక్షులు ఎండి అజ్జు జెండా ఆవిష్కరణ చేశారు.శాలపల్లి ఇందిరానగర్ గ్రామపంచాయతీ ముందు హమాలి యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం కొప్పుల శంకర్ మాట్లాడుతూ, మేడే చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు కార్మికుల హక్కులు రక్షించుకునేందుకు ఐక్య పోరాటాలు నిర్వహించాలని ,ప్రపంచ శ్రామిక దోపిడి విముక్తి కోసం జరిగిన మహోత్తర పోరాటం చికాగో అమరవీరులదనీ పోరాటం ప్రపంచవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసిందని, భారతదేశంలో స్వాతంత్రం రాకముందే అనేక చట్టాలను సాధించుకున్న కార్మిక వర్గానికి నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక ఒకపక్క రైతాంగానికి నష్టం చేసే నల్ల చట్టాలను తీసుకొస్తూ, మరోపక్క దేశ అభివృద్ధిలో భాగమైనటువంటి కార్మిక వర్గానికి 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లు గా చేసి కార్మిక చట్టాలకున్న హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ పెట్టుబడిదారులకు యాజమాన్యాలకు హటళఉపయోగపడే విధంగా లేబర్ కోడ్లను తీసుకొస్తుందని, 2014లో అధికారంలో వచ్చే ముందు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన నరేంద్ర మోడీ ప్రభుత్వం, విదేశీ సిస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని మొత్తం వెనక్కి తీసుకువచ్చి కుటుంబానికి 15 లక్షల రూపాయలు అకౌంట్ లో జమ చేస్తానన్న ప్రభుత్వం ఒక పక్క దేశంలో, బ్యాంకులకు రుణాలు ఎగగొట్టిన దొంగలను వదిలిపెట్టి, నల్లధనం పంచక పోగా, దేశంలో ఉన్న బ్యాంకు ఖాతాదారులపై జీరో బ్యాలెన్స్ పేరిట మినిమం బాలన్స్ లేదని వేలకోట్ల రూపాలు, వసూలు చేస్తుందని, ఆరోపించారు.

కనీస వేతనాలు లేక కార్మికుల ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయని, మరో పక్క కులాలు మతాల పేరిట విద్వేషాలను రెచ్చగొడుతూ ఎలక్షన్లలో లబ్ధి పొందుతూ అధికారమే పరమావధిగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించాలని, ప్రతి కార్మికుడికి ఉద్యోగ భద్రత కల్పించీ, శాశ్వత పనులలో పర్మినెంట్ కార్మికుల నియమించాలని కనీస వేతనం 26000/-వేల రూపాయలు చెల్లించాలని, ప్రతి కార్మికుడికి కనీస పెన్షన్ 6000 రూపాయలు అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

పలు గ్రామాలలో జెండా ఆవిష్కరణలు నిర్వహించడం జరిగింది. పోతిరెడ్డి పేటలో హమాలి యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఆర్టీసీ డిపో క్రాస్ వద్ద బండహామలీ యూనియన్ సీనియర్ నాయకులు చేరాలు జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సులోచన, సరోజన, రౌతు సుధాకర్, అనిల్, దాట్ల రత్నాకర్ ,సారయ్య ,రాజేందర్, రాచేపల్లి శంకర్ లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్:







కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ గురువారం పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని ఉపాధి హామీ కూలీలను కలిసి వారితో ముచ్చటించి, వారి జీవన విధానాన్ని, ఎదురవుతున్న సమస్యలను దగ్గరగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల లోపాలు, ఉపాధి పనుల్లో ఎదురవుతున్న సమస్యలపై వారు ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ....ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, గ్రామస్తులకు మనాలి ఠాకూర్ సూచించారు . "గ్రామ ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి తెలియజేస్తానని ,ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కారం తీసుకురావడం జరిగుతుంది" అని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్ను 5% రిబేట్ లో జమ్మికుంట ప్రథమ స్థానం..

**- పలువురి ప్రశంసలు.. మూడు కోట్ల నిధులు మంజూరు...**

**జమ్మికుంట మే 01 కరపత్రం ప్రతినిధి**







తెలంగాణ రాష్ట్రం ప్రతి సంవత్సరం మాదిరిగా ఏప్రిల్ నెలలో 5 శాతం రిబేట్ కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా 13 కార్పొరేషన్ లతో కలుపుకొని, 151 మున్సిపాలిటీలలో జమ్మికుంట మున్సిపాలిటీ 55.04 శాతంతో మొదటి స్థానంలో నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్వయంగా కొంత మంది బిల్ కలెక్టర్ లకు, వార్డు ఆఫీసర్ లకు ఫోన్ చేసి ఆస్తి పన్ను చెల్లించడంలో మక్కువ చూపడం, మన జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని తెలుసుకొని ఆస్తి పన్ను చెల్లించడం హర్షణీయమన్నారు. తెలంగాణలో సైతం ఆస్తి పన్ను మొదటి సరిగా 55.04 శాతంతో మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు. గతంలో ఆస్తి పన్ను వసూళ్లలో సైతం మొదటి స్థానంలో నిలవడం జరిగిందని, ఇప్పుడు 5% రిబేట్ లో ఆర్ ఐ, ఆర్ ఓ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ప్రజలకు ఆస్తి పన్ను వసూళ్లపై వ్యక్తిగతంగా కలిసి వారికి పన్నులు చెల్లించడంలో లాభాలు వారికి క్లుప్తంగా వివరించి, ఆస్తి పన్ను వసూలు చేశారని ఆయన అన్నారు. ఆస్తి పన్ను వసూళ్లలో మొదటి స్థానం సాధించడం పట్ల సీ.డి.ఏం.ఎ. పలువురు ఫోన్ లో అభిందించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు గాను నేడు జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికై మూడు కోట్ల రూపాయల నిధుల ప్రొసీడింగ్ కాపీని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇంత గొప్ప స్థానాన్ని అధిరోహించడానికి సహకరించిన, మాజీ ప్రజా ప్రతినిధులకు, మీడియా మిత్రులకు, పట్టణ ప్రజలకు, వర్తక, వ్యాపారస్థులకు, మున్సిపల్ ఆర్.ఐ., ఆర్.ఓ., అధికారులకు, వార్డు ఆఫీసర్లకు, బిల్ కలెక్టర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ. భాస్కర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఉచిత మజ్జిగ పంపిణీ

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి



భగభగ మండే ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రామగుండం రిక్రియేషన్ క్లబ్ నడుం బిగించింది. ఈ మేరకు ఇవ్వాళ ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని గోదావరిఖని పట్టణ ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసి బాటసారుల కడుపును చల్లగా నింపుతున్నారు. ఈ కేంద్రాన్ని రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది బల్మూరి అమరేందర్ రావు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, రిక్రియేషన్ క్లబ్ సభ్యులు తానిపర్తి గోపాల్ రావు-విజయలక్ష్మి వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఇవాళ జరిగిన మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహకరించారు. మజ్జిగ సేవించిన వృద్ధులు, మహిళలు రామగుండం రిక్రియేషన్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మంచి నీరు సైతం కొనుక్కుని తాగే రోజుల్లో మజ్జిగ ఉచితంగా పంపిణీ పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావుతో పాటు ఉపాధ్యక్షులు విక్రమ సింహరావు, ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ చెరుకు బుచ్చిరెడ్డి, కోశాధికారి తూముల అశోక్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవన్ బాబు నిట్టూరి, సభ్యులు రియాజ్ అహ్మద్, చందుపట్ల మల్లారెడ్డి, గొర్ల చెన్నారెడ్డి, కొమురవెల్లి సుధాకర్, జి.నాగేశ్వరరావు, కొల్లూరి శ్రీనివాస్, చెలుకలపల్లి తిరుపతి, డాక్టర్ కాశి పాక కుమారస్వామి, మునిగాల వెంకట్ శ్రీనివాస్ రావు, కొమురవెల్లి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.